అలంకారప్రాయంగా క్రీడా ప్రాంగణాలు

- చాలా గ్రామాల్లో ఊరికి దూరంగా.. పాఠశాలల ఆవరణలో ఏర్పాటు
- వసతులు, పరికరాలు లేక అటువైపు కన్నెత్తిచూడని క్రీడాకారులు



మంతపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం

ఆలేరురూరల్ : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పిల్లలు, యువకులు ఆటలాడుకునేందుకు ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తోంది. కానీ మండలంలోని కొన్ని గ్రామాల్లో ఆటలకు అనుకూలంగా లేని స్థలాల్లో.. మరికొన్ని చోట్ల ఊరి దూరంగా, పాఠశాలల ఆవరణలోనే ఏర్పాటు చేశారు. చాలా గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు అని బోర్డులు ఏర్పాటు చేసి వదిలేశారు. క్రీడలకు అవసరమైన పరికరాలు, వసతులు ఏర్పాటు చేయకపోవడంతో క్రీడాకారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు అలంకారప్రాయంగా మారుతున్నాయి. మండలంలోని 14 గ్రామాలతో పాటు మరో మూడు ఆవాస గ్రామాలతో కలిపి మొత్తం 17 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. కాగా 17 క్రీడా ప్రాంగణాల్లో సగానికి పైగా క్రీడా ప్రాంగణాలు ఊరికి చివరగా ఏర్పాటు చేయగ మరికొన్ని పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేయడంతో క్రీడాకారులు ఆటు వైపు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు.

మున్సిపాలిటీలో స్థలాలు కరువు..

ఆలేరు మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా ఒక్క 7వ వార్డులో మాత్రమే క్రీడా ప్రాంగణం పూర్తి చేశారు. 10 వార్డులో పనులు జరుగుతున్నాయి. 1,2,3,4,5,6,8,9,11, వార్డులో ఇంత వరకు క్రీడా ప్రాంగణాలు నిర్మించలేదు. క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు స్థలాలు దొరకడం లేదని అధికారులు చేతులు ఎత్తేస్తున్నారు.

వసతుల్లేవ్.. పరికరాల్లేవ్ ..

ఒక ఎకరా స్థలంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రూ.3 లక్షల నుంచి రూ.5లక్షల వరకు నిధులు ఖర్చు చేస్తోంది. కానీ ఏ క్రీడా ప్రాంగణంలోనూ అవసరమైన వసతులు కల్పించలేదు. ఖోఖో, కబడ్డీ, వాలీ బాల్, లాంగ్ జంప్ కోర్టులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా పట్టించుకోలేదు. కొన్ని చోట్ల లాంగ్ బార్, సింగిల్, డబుల్ స్తంభాలు ఏర్పాటు చేయలేదు. ఇప్పటివరకు తమకు ఎలాంటి కిట్లు అందలేదని క్రీడాకారులు వాపోతున్నారు. క్రీడా ప్రాంగణాల చుట్టూ మొక్కలు పెంచాల్సి ఉన్న ఎక్కడా మొక్కలను పెంచలేదు. దీంతో క్రీడా ప్రాంగణాలు కళ విహీనంగా తయారయ్యాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అంపూర్తిగా ఉన్న క్రీడా ప్రాంగణాలను పూర్తి చేయాలని అదేవిధంగా పూర్తియిన క్రీడా ప్రాంగాణాల్లో పరికరాలు ఏర్పాటు చేసి వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

అసంపూర్తిగా ఉన్న క్రీడా ప్రాంగణాలను పూర్తి చేయాలి



గ్రామ శివారుల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండేలా క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తే బాగుండేది. అసంపూర్తిగా ఉన్న క్రీడా ప్రాంగణాలను పూర్తి చేయాలని కోరుతున్నాం.

-పల్లె సంతోష్, మంతపురి

ఇబ్బందులు పడుతున్నాం.



క్రీడా ప్రాంగాణాలను పాఠశాల ఆవరణల ఏర్పాటు చేయడంతో పాఠశాలల సమయంలో క్రీడలు ఆడలేకపోతున్నాం. సరైన వసతులు, పరికరాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి సరైన వసతులు, పరికరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– లోకేష్, ఆలేరు

క్రీడా సామగ్రి అందజేస్తాం



మండలంలోని 14 గ్రామ పంచాయతీలు, ఆవాస గ్రామాల్లో కలిపి మొత్తం 17 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశాం. క్రీడలకు సంబంధించిన మెటీరియల్ త్వరలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. క్రీడలకు సంబంధించిన పరికరాలు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఏర్పాటు చేసుకోవాలి.

– జ్ఞాన ప్రకాశ్, ఎంపీడీఓ, ఆలేరు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ: గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దాసిరెడ్డిగూడెం, నాతాళ్లగూడెం గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలతోపాటు ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ సారథ్యంలో గ్రామాల్లో అధివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి అనంతరెడ్డి, సర్పంచ్ కొమురెల్లి సరితా సంజీవరెడ్డి, మల్లేశం, ఎంపీటీసీ నోముల మల్లేష్, మోటె నర్సింహ, పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కిరణ్ రెడ్డి, మొగుళ్ల శ్రీను, పలుసం రమేష్, లింగస్వామి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి

బీబీనగర్: గ్రామ స్థాయిలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నెమురగొముల గ్రామ పరిధిలోని వీఎల్ఎన్ గార్డెన్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ఉంటూ ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే విధంగా ఉండాలన్నారు. సీఎం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలిసేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలచందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి


కరపత్రం ఆవిష్కరిస్తున్న అధికారులు

రామన్నపేట : మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆర్థిక అక్షరాస్యత నిపుణులు అనుముల బ్రహ్మచారి అన్నారు. మండలంలోని ఇస్కిళ్ల గ్రామంలో సుమధుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా సహకారంతో స్వయం సహాయక సంఘాలకు సామాజిక భద్రత, ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబ బడ్జెట్‌ను రూపొందించుకుని తదనుగుణంగా ఖర్చులు చేయాలన్నారు. కార్యక్రమంలో పోస్టల్ మేనేజర్ శివప్రసాద్, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా మేనేజర్ జాన్‌క్రిష్టాఫర్, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ప్రశాంతిరెడ్డి, రాజేందర్, ట్రైనర్స్ కల్పన, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు


వలిగొండ : పూజలు నిర్వహిస్తున్న అనిల్‌కుమార్ రెడ్డి దంపతులు, తదితరులు


మోటకొండూర్ : బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

వలిగొండ : మండలకేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా గణపతిపూజ, పుణ్యాహవచనం, గర్తన్యాసం, జీవకళాన్యాసం, నాభిశిల ప్రాణప్రతిష్ఠాపన, పూర్ణాహుతి వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులు, ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, ఎంపీటీసీ కుందారపు యశోద కొమురయ్య , పల్లెర్ల భాగ్యమ్మ రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని సంగంలో శ్రీ శీతజల పరమేష్వరి (బొడ్రాయి) పునః ప్రతిష్టాపన కార్యక్రమం వేదపండితులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్ , జెడ్పీటీసీ వాకిటి అనంత రెడ్డి , వైస్ ఎంపీపీ ఉమా బాల నర్సింహ, సర్పంచ్ కేసరి రామ్ రెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పొత్తి పోయడం, అనంతరం బొడ్రాయి ప్రతిష్ఠించి మహిళలు నీరుపోయడం, కుంకుమార్చన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, ఉపసర్పంచ్ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు వంగాల స్వరూప, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి : చలమల్ల


పార్టీలో చేరిన వారితో చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దేవలమ్మనాగారం, పట్టణ కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవేందర్, అచ్చయ్య, శ్యామ్, రాజిరెడ్డి, నర్సింహ, జంగయ్య, ముత్యం, మురళి, మధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

చౌటుప్పల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, వెంకటేష్, రాములు, సుధాకర్, అంజయ్య, బుచ్చయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అలయ వార్షికోత్సవం

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం, గో పూజ, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ చైర్మన్ వెంకన్న, మాజీ చైర్మన్ ప్రభాకర్, అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, దిడ్డి సత్యం, కోశాధికారి రాములు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని గురునాథ్‌పల్లికి చెందిన జోగుల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి బుధవారం పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయాన్ని బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మంజుల, తోట శ్రీనివాస్, సత్తయ్య, నరసింహ, భవానీ, రమేష్, ఐలయ్య పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన గండికోట రామరాజుకు బుధవారం కేపీఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండమడుగు శ్రావణ్‌కుమార్, అస్లాంఖాన్, రాజ్‌కుమార్, సాయిలు, చక్రి, శివ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 2నుంచి నిరర్వహించనున్న పట్టణ కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, దేవాలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, గోవర్ధన్‌రెడ్డి, కామిశెట్టి భాస్కర్, చింతల సాయిలు, శంకర్, అనిల్, రాము, వెంకటేష్, రమేష్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, చెవ్వగోని మహేష్, ఓంకారశాస్త్రి, రమేష్‌గుప్త, సూర్యనారాయణ, సురేష్, శ్యామ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

తుర్కపల్లి: మండలంలోని ముల్కపల్లి గ్రామంలో బుధవారం జాగృతి పోలీసు బృందం కళాజాత ఆధ్వర్యంలో దొంగతనాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీలు ముకుందునాయక్, శ్రీరాములు పాల్గొన్నారు.

ఆరూర్ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా బాలశంకర్

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామంలో బుధవారం కల్లు గీత కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా కల్లెం బాలశంకర్, ఉపాధ్యక్షుడిగా కొప్పుల దేవదాస్, కార్యదర్శిగా ఎర్ర మత్స్యగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా లోతుకుంట బాల రాజు, నల్ల సత్తయ్య, బత్తిని మధు, ఎర్ర నర్సింహా, లోతుకుంట నర్సింహా, రామకృష్ణ లను సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఘనంగా సూపర్‌స్టార్ కృష్ణ జయంతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ వద్ద బుధవారం సూపర్‌స్టార్ కృష్ణ జయంతిని ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, కుమార్, యాదగిరి, రవీంద్ర, నరేష్, ప్రేమ్, రాజు, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

అడ్డగూడూరు : మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన నిరుపేదలు ఇళ్ల స్థలా ల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ దశరథ నాయక్ బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. అర్హులైన వారు జూన్1నుంచి 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం


మోటకొండూర్ : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


బొమ్మలరామారంలో..

మోటకొండూర్: పొగ తాగడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు మోసెస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ పొగాకు నియంత్రణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పొగాకు ఉత్పత్తులు వాడకాన్ని పూర్తిగా తగ్గించడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దేవావర, నర్సయ్య, రజిత, జగదీష్, మంజుల పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ధూమపానానికి ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలని ఆయుష్ డాక్టర్ క్రాంతి అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో బుధవారం జాతీయ పొగాకు నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ధూమపానంతో జరిగే అనార్థాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మల్లేశం, ఏయిమ్స్ డాక్టర్స్ రుబీనా, రేమా, అభిరామ్, రూపాలి, భార్గవి, శంకర్, ప్రవీణ్, విజయ తదితరులు పాల్గొన్నారు.

శుద్ధమైన నీటిని అందించడమే ఫౌండేషన్ లక్ష్యం


నివాస గృహాన్ని ప్రారంభిస్తున్న బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం) : ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం శుద్ధమైన నీటిని అందించడమే లక్ష్యంగా బీర్ల ఫౌండేషన్ పనిచేస్తుందని ఆ ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం మండలంలోని లింగరాజుపల్లి, ఇప్పల్లలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ వాటర్ ప్లాంట్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వాటర్ క్యాన్‌లను ఉచితంగా అందజేశారు. అనంతరం మండలంలోని కొరటికల్‌లో గతంలో పాదయాత్రలో భాగంగా నిరుపేదయిన కుమ్మరికుంట్ల మల్లయ్యకు ఇచ్చి హామీ మేరకు ఇంటి నిర్మాణానికి సహకరిస్తాని హామీ ఇచ్చారు. నూతన ఇళ్ల నిర్మాణం పూర్తి కావడంతో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి నల్ల ముత్యం రెడ్డి, నల్ల వెంకట్‌రెడ్డి, శ్రీనువాసరెడ్డి, పీసరి వీరారెడ్డి, నాగుల రామకృష్టయ్యతో పాటు పలువురు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ నరేందర్‌గుప్త, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కందడి అనంతరెడ్డి, సర్పంచ్‌లు జన్నాయి కోడె నగేష్, ఎర్ర గీత, వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్ష పాటిస్తే అట్రాసిటీ కేసులు


సమావేశంలో పాల్గొన్న అధికారులు

మోత్కూరు : గ్రామాల్లో దళిత కులవివక్ష పాటించే వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో పౌరహక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. సమావేశానికి హాజరైన ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ మాట్లాడుతూ.. చట్టాల ద్వారా ఏర్పడిన హక్కులను ప్రజలకు రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దాసరి శ్రీనివాస్, కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, వార్డెన్‌లు ప్రసన్న, బీఆర్ఎస్ దళిత నాయకులు బందెల శ్రీను, యాకస్వామి, కూరెళ్ల రవి, వీరపెద్దులు, కూరెళ్ల రాములు, మెంట నగేష్, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల నుంచి రైతులను కాపాడాలి

రామన్నపేట : రైతులు నకిలీ విత్తనాల బారిన పడి నష్టపోకుండా కాపాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ, ఉదాసీనత వల్ల నకిలీ విత్తనాల వినియోగం పెరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్ సాగు అవసరమైన విత్తనాలు ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. సమావేశంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, గన్నెబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, బల్గూరి అంజయ్య, నాగటి ఉపేందర్, హన్మంత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : భూ ఆక్రమణకు పాల్పడినట్లు ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన ఆరోపణలను మానుకోవాలని.. ఆరోపణలు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధమని మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త చిట్టిపోలు శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఏడాదిన్నర క్రితం మాట్లాడిన సంభాషణలను కొయ్యడ శ్రీను అనే వ్యక్తి ఎడిటింగ్ చేసి వాట్సాప్ గ్రూప్‌లలో వైరల్ చేస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని విమర్శించారు. శ్రీ మిత్ర వెంచర్‌లో భూముల విక్రయంలో తన పాత్ర ఉందని నిరూపిస్తే దేనికై నా సిద్ధమన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం


కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

రాజాపేట : మండల కేంద్రంలోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాస్తుపూజ, హోమం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలను ఆలయ పూజారులు, అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీరమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి వడిబియ్యం సమ్మర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బెజుగం సంతోష్, ఠాకూర్ స్వరస్ పాల్ సింగ్, విశాల్ సింగ్, భక్తులు బల్ల బద్రినారాయణ, దామోదర్, బిర్రు సుదర్శన్, పులిగిల్ల నర్సింహులు, నంగునూరి కృష్ణమూర్తి, సోమయ్య, బోగ జ్ఞానేందర్, జంగారెడ్డి, గంగిశెట్టి రాజు, బెజుగం శేఖర్, బుడుమ సత్యనారాయణ, నర్సింహులు, పెంట సత్యనారాయణ, పొట్టబత్తిని వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన

భువనగిరి టౌన్: రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి జైలు రిమాండ్‌కు తరలించడాన్ని నిరసిస్తూ బుధవారం రాత్రి భువనగిరిలోని జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రమోద్‌కుమార్, జహంగీర్, కృష్ణ, వెంకటేష్, ప్రదీప్, సలావుద్దీన్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

'ట్రిపుల్‌ఆర్' బాధితులను అరెస్టు చేయడం తగదు

భువనగిరిటౌన్ : ట్రిపుల్‌ఆర్ బాధితులను అరెస్టు చేయడం తగదని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అతహర్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ట్రిబుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులు పాత అలైన్‌మెంట్ ప్రకారం రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. గత కొద్ది రోజులు గా ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై కేసులు పెట్టి రిమాండ్ చేసి జైల్లో పెట్టడం బాధకరమని వాపోయారు. అన్యాయంగా రైతులను జైల్లో పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వ పతనం ఖాయమన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాయి నివాస్, షకీల్, వాహేద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపై సన్నాహాక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలశంకర్, ఎంపీఓ మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మోత్కూరులో..

మోత్కూరు : ఈ నెల 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల నిర్వహణపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కంటివెలుగు శిబిరాలు ప్రారంభం

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, బోగారం సర్పంచ్ అంతటి పద్మారమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోగు పద్మా సత్తయ్యయాదవ్, ఉపసర్పంచ్ జెల్ల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అయ్యపరెడ్డి, వైద్యాధికారి చందస్వి హెచ్ఈఓ గోపాల్, వాణిశ్రీ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని దయ్యబండా తండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితశ్రీనివాస్, వైద్యాధికారి సుధీర్‌రెడ్డి, సీహెచ్ఓ రాజయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆత్మరక్షణకు కరాటే దోహదం

మోత్కూరు : ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ జి.లక్ష్మినర్సింహా రెడ్డి అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో స్టాండర్డ్ షీటూరియా కరాటే క్లబ్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడ్ టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాండర్డ్ షిటూరియా కరాటే క్లబ్ గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు, సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్, విద్యార్థులు బుర్ర సంతు, చొల్లేటి నరేష్, తల్లిదండ్రులు నాగరాజు, వెంకటేశ్వర్లు, రామబ్రహ్మం పాల్గొన్నారు.

మార్పులకు అనుగుణంగా విద్యను బోధించాలి

భువనగిరి : విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యను బోధించాలని సీబీఎస్ఈ న్యూఢిల్లీ ప్రతినిధి పీవీ సాయిరంగారావు అన్నారు. పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యను బోధించినప్పుడే విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొంతుందున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి.సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఈ శిక్షణ తరగతులు ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం సీబీఎస్ఈ న్యూఢిల్లీ ప్రతినిధులను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ థామస్‌చాకో, రవి, అకాడమిక్ ఇన్‌చార్జ్ చంద్రం, అభిషేక్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామంలో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ రేపాక మౌనిక, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, సంతోష, గాయత్రి, మల్లయ్య, చంద్రయ్య, శేఖర్, నరసింహ, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తణ

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో పాండురంగం ఆశ్రమం శతకోటి హరేరామ నామ జప సంకీర్తణలో భాగంగా బుధవారం భగవత్ సేవా సమాజం ఆధ్వర్యంలో నగర సంకీర్తణ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఏక నామ జపాన్ని జపిస్తూ సామూహిక భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు చిలక సత్యనారాయణ, వల్లకాటి బాబూరావు, సామల భాస్కర్, కటుకం సంతోష్, బిజ్జాల ఈశ్వర్, ఉప్పల రమేష్, దుడుక బాలాజీ, వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్, ఆడెపు శివ, పాండరి పాల్గొన్నారు.

ఘనంగా మే డే ఉత్సవాలు

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లిలో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో మే డే ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, ఏనుగుల నరసయ్య, రుద్రపల్లి లింగయ్య, గాజుల వెంకటేశం, సలిగంజి రాజయ్య, నరసింహ, మల్లేశం, సంజీవ, పాపయ్య, వెంకటేశం, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం


నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న అమరేందర్‌గౌడ్, ఆంజనేయులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రహరీ నిర్మాణ పనులను బుధవారం ఆ సంస్థ జిల్లా చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, చైర్మన్ ఎనబొయిన ఆంజనేయులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రత్యేక అభివృద్ధి నిధులు నుంచి ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మాయ దశరథ, ఎండీ.అజిమ్, ఏవీ కిరణ్‌కుమార్, నాగులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని వినతి

బొమ్మలరామారం : అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ బుధవారం తహసీల్దార్ పద్మ సుందరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల జహంగీర్, పల్లపు మల్లేష్, తుమ్మల జయమ్మ, జిన్న భిక్షపతి పాల్గొన్నారు.

జీవ వైవిధ్యంపై అవగాహన

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో జీవ వైవిధ్య రాష్ట్ర విభాగం శాస్త్రవేత్త తేజస్విని ఆధ్వర్యంలో బుధవారం జీవ వైవిధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చెరువులు, కుంటలు సంరక్షణ, ప్రకృతి సిద్ధంగా వెలిసిన వనమూలికల సంరక్షణ అంతరించిపోతున్న జాతుల సంరక్షణ వంటి అంశాలను వివరించారు. అనంతరం జీవ వైవిధ్యంపై సమగ్ర విచారణ చేసిన విద్యార్థులకు ప్రశంసపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బీమగాని రాములు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.